తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్ | మహబూబాబాద్

శనివారం

1 నవంబర్ 2025

పేజీలు : 08

# క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తి నష్టాన్ని అంచనా వేయండి




- **తుఫాన్ ప్రభావం 12 జిల్లాల్లో తీవ్ర నష్టం కలిగించింది**
- **ప్రాణ నష్టం జరిగినచోట రూ.5 లక్షల పరిహారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది**
- **ఇండ్లు మునిగిన వారికి రూ.15000 ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయండి**
- **నాలాల కబ్జాలు తొలగించాల్సిందే..**
- **అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 31 (జనం సాక్షి) :** క్షేత్రస్థాయిలో పర్యటించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ల్ భారీ వర్షాలతో జరిగిన పంట, ఆస్తి, ప్రాణ నష్టాలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ లతో కలసి స్నేహ శబరీష్, సత్య శారద కలెక్టర్లతో పాటు పదిమంది వివిధ జిల్లాల కలెక్టర్లు, జిల్లా, రాష్ట్ర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూప్రాణ నష్టం, పంట నష్టం, పశు సంపద, అన్ని శాఖలకు సంబంధించి ఇన్ఫ్రాస్ట్రక్చర్ నష్టానికి సంబంధించి నివేదికలు తెప్పించుకోవాలన్నారు. ఇందుకు ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోవాలని సీఎం సూచించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని చెప్పారు. తుఫాను ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం తెలిపారుకేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోవాలీ అన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోవడంలో అలసత్వం వద్దు వద్దని సీఎం చెప్పారు. కేంద్రం నుంచి రాబట్టుకోవాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం రాబట్టుకుంటుంది అని పేర్కొన్నారు. తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సీఎం సూచించారు. అధికారుల సమన్వయ లోపంతో సమస్యలు పెరుగుతున్నాయి అన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో చేయాలన్నారునాలాల కబ్జాలను తొలగించాల్సిందే.. ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు సీఎం హెచ్చరించారు. పది మంది కోసం పదివేలమందికి నష్టం జరుగుతుంటే ఉపేక్షించొద్దు అన్నారు. దీనిపై అధికారులు స్పష్టమైన నిర్ణయంతో ముందుకు వెళ్లాల్సిందే అన్నారు. వరదలు తగ్గిన నేపథ్యంలో శానిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి అన్నారు. వరదల్లో ప్రాణ నష్టం జరిగినచోట రూ. 5 లక్షలు పరిహారం ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. ఇందుకు సంబధించి వివరాలు సేకరించండి అని అధికారులకు చెప్పారుపంటనష్టం, మిగతా 9లో..



## అధైర్య పడకండి అండగా నేనుంటా

- **సీఎం రేవంత్ రెడ్డి**

**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 31 (జనం సాక్షి) :** హనుమకొండ వరద ముప్పు ద్వారా ఇండ్లు కోల్పోయిన కుటుంబాలను ఇళ్లలోకి నీరు చేరుకొని భారీ నష్టం వాటిల్లిన కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఏరియల్ సర్వే అనంతరం మంత్రులు ఎమ్మెల్యేలు సంబంధిత అధికారులతో కలిసి వరద బాధిత కుటుంబాలను పరిశీలించారు ఆ కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి మనోధైర్యాన్ని నింపారు అధైర్య పడకండి మీ కుటుంబాలకు అండగా నేనుంటానని బాధితులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా భారీ నష్టం వాటిల్లి న కుటుంబాలను గుర్తించి తక్షణ సహాయం అందించడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



## శభాష్... మహిళా పోలీస్

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 31 (జనం సాక్షి) :** రెండు రోజుల క్రితం నగరంలో కురిసిన భారీ వర్షాలతో నగరంలోని పలుకాలనీలు జలదిగ్బంధంలో వున్నాయి..అయిన తాను విధులు నిర్వహించాలనే సంకల్పంతో కాజీపేట ట్రాఫిక్ మహిళా పోలీస్ సునీత మాత్రం కుటుంబ సభ్యులు, చుట్టు ప్రక్కల వారు వాదిస్తున్న డ్యూటీకి పోవాల్సిందేనంటూ సదరు మహిళా పోలీస్ నడుము వరకు నిలిచి వున్న నీటిలో నడుస్తూ వెళ్తున్న వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఏది ఏమైనా శభాష్ మహిళా పోలీస్ అనక తప్పదు.

## అకారణంగా కొట్టిన ఎస్ఐ, కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలి

- **వరంగల్ సిపికి ఫిర్యాదు చేసిన అమీన్ పేట యువకుడు**



**చెన్నారావుపేట, అక్టోబర్ 31 (జనం సాక్షి):** అకారణంగా కొట్టిన చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి, కానిస్టేబుల్ యాకన్నలపై చర్యలు తీసుకోవాలని అమీన్ పేట గ్రామ యువకుడు గుర్రం రోహిత్ వేడుకుంటున్నాడు. ఈ మేరకు వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ కు గురువారం ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. అమీన్ పేట గ్రామ శివారులో భారీ వర్షం కారణంగా రోడ్డు దాటనీయకుండా వాగు ప్రవహిస్తుందన్నారు. వాగు పక్కనే నాకు వ్యవసాయ పొలం ఉందన్నారు. వర్షం కారణంగా పొలం మునిగిపోవడంతో ఉదయం వెళ్లి చూశానని మధ్యాహ్నం వేళలో తిరిగి మునిగిన పొలం తేలిందా.. లేదా... అని చూడడానికి వెళ్లి వస్తున్నానని తెలిపాడు. అటువైపుగా వచ్చిన చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ యాకన్నలు ఇక్కడ ఏం చేస్తున్నావని ప్రశ్నించగా వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి వస్తున్నానని చెప్పగా అకారణంగా నోటికి వచ్చినట్లు బూతులు తిడుతూ చేతులతో చెంపలపై తీవ్రంగా కొట్టాడన్నారు. పక్కనే ఉన్న కానిస్టేబుల్ యాకన్న కూడా చేయి చేసుకున్నాడని తెలిపాడు. దీంతో నా ఎడమ కన్నుకు తీవ్రంగా దెబ్బ తగిలిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అకారణంగా ఏ తప్పు చేయకుండా నా పొలం వద్దకు నేను వెళ్లి వస్తుండగా దుర్భాషలాడి కొట్టిన ఎస్సై రాజేష్ రెడ్డి, కానిస్టేబుల్ యాకన్నల పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. అలాగే నర్సంపేట ఏసిపి, నెక్కొండ సిఐ కి కూడా ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నాడు. ఈ విషయంపై ఎస్సై రాజేష్ రెడ్డి ని ఫోన్లో వివరణ కోరెందుకు ప్రయత్నించగా ఫోన్ ఎత్తకపోవడం గమనార్హం.

## నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలి

- **కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్31, (జనంసాక్షి) :** నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు అధికారులు సమర్థంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించి, గత సంవత్సరం లాగా ఈసారి కూడా ఉత్సవాలను మరింత విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో సుందరీకరణ, లైటింగ్, మరుగుదొడ్లు, పార్కింగ్ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, సోషల్ మీడియా ప్రచారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిఈఓ భోజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్32,(జనంసాక్షి):** పట్టణంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ఆపార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ భూమయ్య మాట్లాడుతూ,నిజాం మెడలు వంచి రజాకార్లను తరిమికొట్టి, తెలంగాణను భారతదేశంలో ఐక్యం చేసిన ధీరోద్ధాత్తుడు సర్దార్ పటేల్" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్ గాదె విలాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దశరథ్ పోశెట్టి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు అలివేలు, కమల్ నాయన, మాజీ కార్యదర్శి కోరిపల్లి శ్రావణ్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు రజిని వైద్య, నాయకులు రచ్చ మల్లేష్, ఎస్పి రమేష్, రావుల రాము, లింబాద్రి, పొన్నం నారాయణ గౌడ్, రాజేందర్, ద్యాగ ప్రకాష్, పంతికే ప్రకాష్ పాల్గొన్నారు.

## విజయ స్కూల్లో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం



**నిర్మల్ బ్యూరో,, అక్టోబర్ 31 (జనంసాక్షి):** విజయ స్కూల్లో జాతీయ ఐక్యతా దినోత్సవాన్నిశుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ మంచిరాల నాగభూషణం మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకుంటామని,. భారతదేశాన్ని ఏకీకృతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో 565 స్వదేశీ సంస్థానాలు భారతదేశంలో విలీనం అయ్యాయి," అని తెలిపారు.ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, "సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ తొలి ఉప ప్రధాని, హోం మంత్రిగా పని చేసి, దేశ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కుమనిషి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సర్దార్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కే రన్

నెరడిగొండ అక్టోబర్31(జనంసాక్షి):రాష్ట్ర ఏక్తా దివాన్ ప్రోగ్రామ్ లో భాగంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో 2కే రన్ మండల ఎస్ఐ ఇమ్రాన్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పట్టణ యువకులు విద్యార్థులు క్రీడాకారులు పట్టణ ప్రముఖులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు.భారత దేశం స్వాతంత్ర్యం పొందిన నాటికి ఉన్న 560 సంస్థానాలను భారత యూనియన్ లో విలీనం చేయడానికి వలభాయ్ పటేల్ చేసిన కృషిని గురించి కొనియాడారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్దార్ వలభాయ్ పటేల్ 150వ జయంతినిపురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తా దివాన్ నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులచే రాష్ట్రీయ ఏక్తా దివాన్ ప్రతిజ్ఞ చేయించారు.



# మహానేత ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**పరకాల, అక్టోబర్ 31 (జనంసాక్షి):** భారత మాజీ ప్రధాని, మహానేత ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారత ఉక్కు మహిళ, భారతదేశ మొట్టమొదటి మహిళ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఐక్యత, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అర్పించిన మహానేత ఇందిరా గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఆమె చూపిన మార్గదర్శనం ఇప్పటికీ దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తోందని అన్నారు.సమాజంలో సమానత్వం, మహిళా సాధికారతకు మార్గదర్శకురాలిగా నిలిచారని,దేశ ప్రజల హక్కుల కోసం చివరి వరకూ పోరాడిన నాయకురాలు ఇందిరా గాంధీ అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో



పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కుంకుమేశ్వరాలయ చైర్మన్ కొలగూరి రాజేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మడికొండ సంపత్, పసుల రమేష్, సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- గత యాసంగి వరి ధాన్యం బోనస్ ను వెంటనే చెల్లించాలి
- ఎంసిపిఐయు మండల నాయకులు జన్ను రమేష్



**చెన్నారావుపేట, అక్టోబర్ 31 (జనంసాక్షి):** తుఫాన్ ప్రభావంతో భారీ వర్షం వల్ల గ్రామాలలో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తుఫాన్ ప్రభావంతో కురిసిన అధిక వర్షం వల్ల పత్తి, మొక్కజొన్న, వరి పంటలను రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వెంటనే రైతులకు పత్తి పంటకు ఎకరానికి రూ.40 వేలు, వరి పంటకు ఎకరానికి రూ.30 వేలు, మొక్కజొన్న పంటకు ఎకరానికి రూ.20 వేల నష్టపరిహారాన్ని అందించాలన్నారు. తడిసిన వరి, మొక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. గత యాసంగిలో వరి ధాన్యానికి ఇస్తానన్న బోనస్ డబ్బులను వెంటనే రైతుల ఎకౌంట్లల జమ చేయాలన్నారు. ఇల్లు కూలిపోయిన నిరుపేదలకు పక్కా ఇల్లు ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని, దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, కుంటలను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

- నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్



**చెన్నారావుపేట, అక్టోబర్ 31(జనంసాక్షి):** భారత దేశ మొదటి మహిళ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను చెన్నారావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన రమేష్ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానిగా దేశ ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు మాజీ ఎంపిటిసి గుగులోతు ఈర్య నాయక్, మండల కార్యదర్శి భూక్య మోహన్ నాయక్, మండల కోశాధికారి చిప్ప లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరె కుమారస్వామి, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, ప్రచార కార్యదర్శి మాధారపు చరణ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, బొంత శ్రీను, జోరు వీరయ్య, మారెల్లి కుమారస్వామి, మండల రవి, హంస భద్రయ్య, స్వామి నాయక్, కందిక సునీల్, రాజు, శివ, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్



**ఖానాపూర్ అక్టోబర్ 31 (జనంసాక్షి):** అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా ఏక్తా దివస్ సందర్భంగా 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం సిఐ సిహెచ్. అజయ్ కుమార్ ఈ పరుగును ప్రారంభించారు. పట్టణ పొలిమేరలోని సాయిబాబా ఆలయం నుండి ఆరంభమైన 2కే రన్ పరుగు కొమురం భీమ్ చౌరస్తా వరకు కొనసాగింది. వందలాది సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులతో పాటు రన్నర్స్, వాకర్స్ సొసైటీ సభ్యులు, ప్రముఖులు, పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ సిహెచ్. అజయ్ కుమార్ మాట్లాడారు. రన్ ఫర్ యూనిటీ పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అలాగే 2కేరన్‌లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజే యనున్నట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాహుల్ గైక్వాడ్, జ్యోతిమని లతోపాటు పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 2కే రన్

**మంగపేట అక్టోబర్ 31(జనంసాక్షి):** భారతదేశం మొదటి ఉప ప్రధాని, హోం శాఖ మంత్రిగా పనిచేసిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతిని జాతీయ సమైక్యతా దినోత్సవంగా పురస్కరించుకొని మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 6.30 గంటలకు 2కే రన్...రన్ ఫర్ యూనిటీ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై తిరునగిరి వెంకటరంగయ్య సూరి ఘనంగా నిర్వహించారు. 2కే రన్ ముగిసిన అనంతరం ఎస్సై తిరునగిరి వెంకటరంగయ్య సూరి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కుమనిషి అని, భారతరత్న అవార్డు పొందిన మహనీయుడని కొనియాడారు. అలాగే సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశానికి స్వతంత్రం ఏర్పడిన నాటికి కూడా దేశంలో 565 సంస్థానాలు ఉండేవని అందులో హైదరాబాద్ సంస్థానం నిజాం పరిపాలనలో ఉండేదని అట్టి సంస్థానం భారత్ లో విలీనం కాకుండా స్వతంత్ర సంస్థలుగా ఉండేవని అలాంటి పరిస్థితుల్లో భారతదేశాన్ని ఏకధాటిగా నిలపడానికి ఆయన కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఉన్న చిన్న చిన్న సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని వారు కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ధైర్యం, రాజకీయ చాణిక్యం, స్థిరమైన సంకల్పం వల్లనే భారత దేశంలో సంస్థానాలన్నీ కలిసిపోయాయని వారు అన్నారు. కార్యక్రమంలో సెకండ్ ఎస్ఐ సురేష్, ట్రైనీ ఎస్ఐ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది. మండల పరిధిలో గల యువత, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 31 (   ) :**మండలంలోని తాటికొండ గ్రామంలో గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆవరణలో శ్రీ రామలింగేశ్వర స్వామి పురా తన దేవాలయం పునర్నిర్మించడం కోసం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థాన అభివృద్ధి అసోసియేషన్ తాటి కొండ ఆధ్వర్యంలో నారాబోయిన శ్రీనివాస్ కళ్యాణ్ అధ్యక్షతన దేవాలయ నిర్మాణంకోసం స్వస్తి శ్రీ విశ్వావ సు నామ సంవత్సరం దక్షిణాయనం కార్తీకమాసం శుక్ల పక్షం శుక్రవారం రోజున బ్రహ్మముహూర్తంన వేదపండి తులు శ్రీ రామనందస్వామి ఆచార్యులు,(శ్రీ పాండురం గ గురుస్వామి)చే శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు, ప్రము ఖ కాంట్రాక్టర్ రాపోలు మధు సూదన్ రెడ్డి తో పాటు గ్రామ పెద్దలు,వివిధ కుల సంఘాలనాయకులు భూమి పూజలో పాల్గొని ముగ్గు పోసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. భూమి పూజ సందర్భ ంగా హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో నారాబో యిన శ్రీనివాస్, రాపోలు మధుసూదన్ రెడ్డి, చోక్కం రాములు, సానాది రాజు, మహేశ్వరం లక్ష్మణ చారి, కుసుమ రమేష్, పండుగ శ్రీనివాసు, రాపోలు శివ చరణ్ రెడ్డి,చల్లా సంపత్ రెడ్డి,రొయ్యలకనుకయ్య, మారపాక ప్రభాకర్, రాజు, తాటికొండ రమేష్, కోరుకొ ప్పుల మధు,ఎడమ గట్ట య్య, ఎడమ అశోక్,ఎడమ నాగరా జు, మేకల రాజయ్య, చుక్కారెడ్డి, నారాబోయి న వెంకటయ్య, యాదగి రి, కుమార్,మాదూరి వెంకట య్య, అక్కెనపల్లి రామ్ నరసయ్య, ఈగ గట్టుమల్లు, మల్లేష్,రాగుల రాజేశ్వర్,రాజేష్,బలిజ హరీష్, దుంప మహేందర్, నాగరాజు, శివాలయం పూజారి ప్రతాపగిరి రవి,అర్చకులు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా మాజీ ప్రధాని మంత్రి వర్ధంతి వేడుకలు

**పర్వతగిరి అక్టోబర్ 31: (జనం సాక్షి)**మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ 41 వ వర్ధంతి సందర్భంగా నివాలులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పూలమాలవేసి, పళ్ళు పంపిణీ చెసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు.పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ 41 వ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి పళ్ళు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఇందిర గాంధీ ఈ భారత దేశంలో ఉన్న బడుగు బలిన వర్గాలకు ఎన్నో సంస్కరనలు తీసుకొచ్చి గరీబి హటవో అనే నినాదంతో ఈ భారత దేశంలోనే పేదరికం లేని దేశంగా చుడాలనే దిశగా ఇందిరాగాంధీ ప్రయాణించారని శ్రీనివాస్ నాయక్ తెలిపారు ఇందిరమ్మ భూములు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ బావులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అనేక పథకాలు ఇచిన ఏకైక వ్యక్తి మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అని శ్రీనివాస్ నాయక్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు మాట్లాడుతూ ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దేశ అభివృద్ధి కోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు.

ఈ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యం నవనిర్మాణ దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్, మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి సర్వర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, కొమ్ము రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ భాస్కర్ నాయక్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మసాని సువార్త, మండల మైనార్టీ నాయకురాలు ఎండి సుల్తానా, ఎస్సీ సెల్ కన్వీనర్ నరుకుడు రవీందర్, మాసాని యాకూబ్, సీనియర్ నాయకులు చౌద రాఘవులు, కత్తులు ఐలయ్య, ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చల్ల వెంకన్న, ఎస్సీ సెల్ నాయకులు బొట్ల కనకరాజు, బోట్ల వెంకన్న, జనగాం వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, యాకోబు నాయక్, వ్యాగ్యానాయక్, వీరన్న, చేదురు మల్లేష్, మూడు దేవరాజ్ వేరితోపాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు వివిధ వదలో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎకరాని రు.50,000 నష్టపరిహారం చెల్లించాలి





పర్వతగిరి, కల్లెడ గ్రామంలలో బి ఆర్ ఎస్ పార్టీ మండల కమీటి ఆధ్వర్యంలో నిన్న కురిసిన మొంథా తుపాన్ ప్రభావంతో రావూర్ గ్రామంలో వరదలో కొట్టుక పోయిన వారిని మోసులు కప్పిన వరి పొలాలను సందర్శించి అనంతరం బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతు నిన్న కురిసిన భారీ వర్షాలు మండలంలో వరి, శాతం తీవ్ర నష్టాలపాలు చేసిందని ఆవేదన చెందారు. మండలంలో ఇండ్లు కూలిన కూలిన అందరికి ఇండ్లు మంజూరు చేయాలనీ, ప్రభుత్వ మండల వ్యవసాయ అధికారి, ఏఈఓ అధికారులను గ్రామములకు నష్టపోయిన రైతుల వివరాలు ప్రభుత్వం నకు నివేదికలు పంపించాలని ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు కోరారు. పి ఏ సి ఎస్ , ఐకెపి సెంటర్ లో ఉన్న వరి ధన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి పిఏసిఎస్ చైర్మన్ ఎం మనోజ్ కుమార్ గౌడ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్ రావు, మాజీ రైతుబంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్ , మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు, మాజీ సర్పంచ్ లు ఏర్పుల శ్రీనివాస్, బానోతు వెంకన్న,మాజీ సొసైటీ చైర్మన్ గంధం బాలరాజు మండల పార్టీ ఉపాధ్యకులు చింతల శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు చిన్న మాధవరావు, జనార్దన్ రెడ్డి,జూలపల్లి దేవేందర్ రావు, ధర్నోజు దేవేందర్, దొమ్మటి లక్ష్మీనారాయణ, మెరుగు వెంకన్న,భూక్యా వీరన్న, సోషల్ మీడియా నాయకులు బోట్ల భాస్కర్, దొమ్మటి రాజు, దబ్బెట నరేష్ తదితరులు పాల్గొన్నారు

## పర్వతగిరి బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి జేశ్వర్ రావు

**పర్వతగిరి అక్టోబర్ 30,( జనం సాక్షి )** మొంథా తుఫాన్ తో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 50 వేలు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని పర్వతగిరి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు డిమాండ్ చేశారు. మండలంలోని మొక్కజొన్న, పత్తి పంటలు త్రివ్రంగా నష్టపోయారు రైతులకు ప్రభుత్వం ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరు కాలం కష్టపడి పండించిన వరి, పత్తి రైతులనుచేతికి వచ్చే సమయంలో రైతులను నష్టాల పాలు చేసిందని పంటలు 90

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



**నడికూడ, అక్టోబర్ 31 (జనం సాక్షి):**నడికుడ మండలంలోని పులిగిల్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ నిజాం మెడలు వంచి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తం చేయడంతో పాటు 530కుపైగా సంస్థానాలను దేశంలో విలీనం చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వారి సేవలను కొనియాడారు. సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ భారత మొదటి ఉప ప్రధాని, తొలి హెూం మంత్రిగా పనిచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్పతనాన్ని గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డుతో సత్కరించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉమా, ప్రదీప్, రాజేష్, రమేష్, కార్తీక్ అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి, సూరమ్మ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# పెద్దంపేట గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం




**మహదేవపూర్: అక్టోబర్ 31 (జనంసాక్షి).** తాసిల్దార్ రామా రావు ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దంపేట్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ ప్రజల సమక్షంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు .పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్ ఐ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ. షెడ్యూల్ తెగలు కులాలపై గ్రామంలో ఏదైనా అంటరాని తనము గాని అస్పృశ్యత గాని వివక్షత ఉన్నయెడల వాటి గురించి చర్చించుటకు వాటిని నిర్మూలించుటకు ఏ విధమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆహ్వాన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిర్దవరి జగన్ మోహన్ రెడ్డి. గ్రామ పరిపాలన అధికారి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి సృజన్ వైద్యశాఖ అధికారి అంబటి పెల్లి విద్యుత్ లైన్మెన్ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, అక్టోబర్ 31 (జనం సాక్షి):**పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సేవలందించిన పెద్ది ఆంజనేయులు పదవీ విరమణ పొందిన సందర్భంగా నిర్వహించిన ఉద్యోగ విరమణ, అభినందన సన్మాన సభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాస నసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంజనేయులు ప్రభుత్వ సేవలో ఉన్నంత కాలం ప్రజలకు, అభివృద్ధి కార్యక్ర మాలకు అంకితభావంతో సేవలందించారని కొనియాడారు.

# పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్

## ఎస్ఐ వడ్లకొండ నరేష్




**మల్హర్,అక్టోబర్ 31 (జనంసాక్షి)**సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని కొయ్యూరు పోలీసులు 'రన్ ఫర్ యూనిటీ" టుకే రన్ కార్యక్రమాన్ని కొయ్యూరు లో ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ 2రాజన్ కుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వడ్ల కొండ నరేష్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యతను, సమగ్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉన్నదని గుర్తుకు చేశారు. నేటి యువత తమ ఆరోగ్య పరిరక్షణ కోసం వ్యాయామాన్ని, యోగాను దైనందిక జీవనంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. అనంతరం టుకే రన్ విజేతలకు బహుమతులు అందజేశారు. టుకే రన్ మొదటి బహుమతి కానిస్టేబుల్ బలరాం కు రూ. రెండు వెయ్యిలు, రెండో బహుమతి కానిస్టేబుల్ నగేష్ కు రూ. పదిహేను వందలు,మూడో బహుమతి కానిస్టే బుల్ మహేందర్ రూ. వెయ్యి,నాలుగో బహుమతి సమ్మయ్య రూ. ఐదు వందలు అందజే శారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు పోలీసులు, ఎడ్లపల్లి గ్రామాల యువత పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి సోకకుండా పశువులకు టీకాలు




శాయంపేట, అక్టోబర్ 31 (జనం సాక్షి)మండలంలోని పశుసంప దలో అగ్రస్థానం నిలిచిన పత్తిపాక గ్రామంలో ఉన్నటువంటి పశు వులకు స్థానిక పశువైద్యాధికారి సునీల్ మరియు ప్రజ్వాల్ సంస్థ సంయుక్తంగా గ్రామంలోని 120 తెల్లజాతి పశువులకు, 125 నల్ల జాతి పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ప్రజ్వాల్ సంస్థ గ్రామ కార్యకర్త పోరండ్ల భానుమతి మాట్లాడుతూ.. మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందుగానే రైతులు నివారణకు టీకాలు వేయించి మూగజీవాలను రక్షించు కోవాలని రైతులు ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రవి, రమేష్ బాబు, సదానందం, ప్రజ్వాల్ డైరెక్టర్ ఎర్ర రజిత, పిన్నింటి కిషన్ రెడ్డి, చిట్టిరెడ్డి జయపాలరెడ్డి, రాజిరెడ్డి, మండడి రాజు, పున్నం సాం బయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన వరి పంటలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### ఏవో పోరిక జై సింగ్



నడికూడ, అక్టోబర్ 31 (జనం సాక్షి):మండలంలో తుఫాను వల్ల నీట మునిగిన వరి రైతులు నష్ట నివారణకు పంటలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్ అన్నారు. శుక్రవారం రోజున మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చౌటుపర్తి గ్రామ శివారులో వాగు ప్రవాహానికి నీట మునిగిన వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వరి పంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. పొలంలో నీరు నిల్వ ఉండకుండా వచ్చిన వరదను కాలువ ద్వారా బయటికి పంపాలన్నారు. ఈదురు గాలులు వర్షం వలన నేల వాలిన వరి కంకులను నీటిలో తడవకుండా కట్టలుగా కట్టుకోవాలని అన్నారు. దీంతో తడిచిన గింజ రంగు మారకుండా ఉంటుందన్నారు. కోతకు సమయం ఉన్న పంటలలో తెగుళ్ల కట్టడికి ఒక పంపులో 30 గ్రాముల సాఫ్ లేదా ప్రింట్ కలుపుకొని పిచికారీ చేయాలని తెలిపారు. వరి పంట కోతకు సిద్ధంగా ఉంటే లీటర్ నీటిలో ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేసుకున్నట్లయితే నష్టాన్ని నివారించవచ్చు అన్నారు. వరి పంట కోసి ఉన్నట్లయితే ధాన్యం తడవకుండా టార్పాలిన్లతో ఆర బెట్టుకోవాలని, ఒకవేళ వడ్లు తడిస్తే మొక్క పట్టే అవకాశం ఉన్నందున ఉప్పు ద్రావణంను పంపుకు 150 గ్రాములు కలిపి ఆరబెట్టే క్రమంలో పిచికారి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి జనగం ప్రదీప్, రైతులు పాల్గొన్నారు.

# రక్తదానం ఒక గొప్ప సేవ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ (ప్రతినిధి,అక్టోబర్ 31(జనంసాక్షి): ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని... అలా చేయడం వల్ల..దాతలకు కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని.. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జనగాం లోని నెహ్రూ పార్క్ సమీపంలో గల కామక్షి ఫంక్షన్ హాల్ లో పోలీసుల ఆధ్వర్యంలో.. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ... రక్తదానంతో అత్యవసర పరిస్థితుల్లో రోగి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. సమాజంలో రక్తదానం అత్యంత మహత్తర సేవ అని, ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల సేవలను చిరస్మరణీయంగా నిలుపుకోవాలన్నారు. కార్యక్రమ అనంతరం రక్త దానం చేసిన వారికి సర్టిఫికెట్, పండ్లను అందించారు. ఈ కార్యక్రమం లో డీసీపీ రాజా మహేంద్రనాయక్, ఏసీపీ పండరి చేతన్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి ఫసల్ బీమా రైతులకు ధీమా

### మండల బిజెపి అధ్యక్షులు ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి



ఆత్మకూర్, అక్టోబర్ 31 (జనం సాక్షి) :ఆత్మకూర్ మండలంలోని ఆత్మకూరు,కామారం,తిరుమలగిరి పలు గ్రామాలలో మొంథా తుఫాన్ కారణంగా నీట మునిగిన నష్టపోయిన రైతన్నల వరి,పత్తి పంటలను బిజెపి ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పర్యటించి నష్టపోయిన పంటలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా కురిసినటువంటి భారీ వర్షాలకు వరి పత్తి నీటిలో మునిగి నష్టం వాటిల్లడం జరిగింది. నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి 50,000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం దేశం మొత్తం అమలవుతున్న రాష్ట్రంలో అమలు చేయక, రైతులను ఆదుకోలేక చేతులెత్తేస్తున్న తెలంగాణ రాష్ట్ర సర్కారు.ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాలలో చేతికొచ్చిన వరి పంటలు నేలకొరిగి చేతికి రాకుండా పోయింది. రాష్ట్రంలో "ఫసల్ భీమా యోజన పథకం" అమలు చేయాలని తెలిపారు. దానివల్ల నష్టపోయిన రైతులకి తక్షణ సాయం అందుతుందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దాంతో అప్పులపాలై మనోవేదనకి గురికాకుండా ఉండటం కోసం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం తెచ్చారు. దీని ద్వారా రైతులకు మేలు జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై ఏమాత్రం అభిమానం ఉన్న రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకం అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే వ్యవసాయ అధికారులను అన్ని గ్రామాలకు పంపి పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణం సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య, భూత్ అధ్యక్షులు బూర దశరథం, భయ్యా శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి, బూర రామనాథం, టెంకురాల రాజేశ్వరరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల దుస్థితి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం మంత్రి చేతకాక కేంద్రంపై నెట్టేస్తున్నారు

### బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్



భీమదేవరపల్లి:అక్టోబర్ 31(జనం సాక్షి) భీమదేవరపల్లి మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ ప్రభావం కారణంగా రైతులు భారీగా నష్టపోయారు. వాతావరణ అధికారులు తప్పుగా అంచనా వేయడంతో తుఫాన్ వరంగల్ వైపుకు దూసుకువచ్చి మండలంలో తీవ్రమైన విధ్వంసం సృష్టించిందని బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల పంటలు,ఇండ్లు రహదారులు, పశువులు అన్నీ నష్టపోయినా అధికారులు ప్రభుత్వం ఇప్పటికీ స్పందించలేదని ఆయన విమర్శించారు.రైతులు ఇంత పెద్ద నష్టం చవిచూసినా మంత్రి పొన్నం ప్రభాకర్ గారు కేవలం మాటలు మాత్రమే చెబుతున్నారు.సహాయం విషయంలో చేతకాక కేంద్రంపై నెట్టేస్తున్నారు.అని ఆయన విమర్శించారు.ఐకేపి సెంటర్లు ప్రారంభం కాకుండానే రైతులు తమ వడ్లను రోడ్లపై ఎండబెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన తెలిపారు. నాసిరకం రోడ్ల నిర్మాణంతో వర్షాల్లో రహదారులు దెబ్బతిన్నాయని మండిపడ్డారు.జూబ్లీహిల్స్ ఎన్నికలపై మంత్రి గారికి ఉన్న ప్రేమ మన భీమదేవరపల్లి రైతుల పట్ల ఉండడం లేదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు వారిని పక్కకు పెట్టి కాంగ్రెస్‌ను గెలిపించారు.కానీ ఇప్పుడు అదే పరిస్థితి ఏర్పడిందని రాబోయే రోజుల్లో గద్దె దింపడం ఖాయమని శ్రీనివాస్ హెచ్చరించారు.తక్షణ సాయం కింద కనీసం 10 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గండుసారయ్య,దొంగల వేణు,పోదేటి బిక్షపతి,మ్యకల రాజు,బొజ్జపురి పృథ్వీరాజ్, విశ్వనాథ్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యతే భారతీయ జీవన విధానం

### ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్



నడికూడ, అక్టోబర్ 31 (జనం సాక్షి): హనుమకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని, హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన జన్మ దినంను ప్రతి ఏటా అక్టోబర్ 31న రాష్ట్రీయ ఏక్తా దివాసుగా జరుపుకుంటున్నామని, 1947 అనంతరం 500 పైగా సంస్థలను ఏకతాటిపైకి తీసుకువచ్చి భారతదేశంలో విలీనం చేశారన్నారు. దేశ విభజన అనంతరం పరిస్థితిలో పటేల్ వాస్తవిక దృక్పథం సహనం దృఢత్వాలే భారత ఉపఖండం విచ్ఛిన్నం కాకుండా నిరోధించాయని ఆయన చొరవ దృఢ సంకల్పమే లేకపోతే జునాడ్, హైదరాబాద్ జమ్మూ కాశ్మీర్ అనిశ్చితిలోకి జారిపోయి ఉండేవని అన్నారు పటేల్ దేశ నిర్మాణ పరంపరను చిరస్మరణీయం చేసేలా నెలకొల్పిన 182 మీటర్ల ఎత్తైన ఐక్యత మూర్తి (స్టాచ్యూ ఆఫ్ యూనిటీ) విగ్రహాన్ని భరత ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజ్ కుమార్, పుల్లూరి రామకృష్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు



**నెల్లికుదురు, అక్టోబర్ 31 ( జనం సాక్షి) :** స్వాతంత్ర్యం అనంతరం భారత్ ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతీక అని ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఇన్చార్జి ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారత ఏకీకరణ శిల్పి, "ఇనుప మనిషి"గా ప్రసిద్ధి చెందిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ లు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం భారతదేశాన్ని ఏకీకృతం చేయడం ద్వారా ఆయన భారత చరిత్రలో అమరుడైన నాయకుడిగా నిలిచారని తెలిపారు. 562 సంస్థానాలను భారత గణరాజ్యంలో విలీనం చేయడం ఆయన ధైర్యసాహసానికి ప్రతీకని అన్నారు. జాతీయ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నాడు. 1928లో బార్డోలీలో బ్రిటీష్ ఇండియా ప్రభుత్వం విధించిన పన్నులకు వ్యతిరేకంగా కిసాన్ ఉద్యమం చేపట్టి విజయవంతంగా నడిపించి, దేశ ప్రజల దృష్టిని ఆకర్షించాడని, తర్వాత పటేల్ కి సర్దార్ అనే బిరుదు వచ్చిందని అన్నారు. విదేశీ వస్తు దహనంలో భాగంగా తనవద్దనున్న విదేశీ బట్టలను అగ్నిలో దహనం చేసి, తన కుమార్తె మణి, కొడుకు దాహ్యాతో కలసి జీవితాంతం ఖాదీ బట్టలు వేసుకోవాలని నిర్ణయించుకున్నారని అన్నారు. గుజరాత్‌లో మద్యపానం, అస్పృశ్యత, కులవివక్షణలకు వ్యతిరేకంగా పటేల్ పనిచేసారు. 1931 కరాచి భారత జాతీయ కాంగ్రెస్ సదస్సుకు అధ్యక్షుడిగా ఎన్నికైనాడు. ఉప్పు సత్యాగ్రహం, 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమం మొదలగు ఉద్యమాలలో కూడా ప్రముఖ పాత్ర వహించాడని అన్నారు. సర్దార్ పటేల్ జీవితం, ఆయన దేశభక్తి, పట్టుదల, నాయకత్వ గుణాలను విశదీకరించారు. అదేవిధంగా పటేల్ చూపిన మార్గం ఐక్యత, క్రమశిక్షణ, సేవా తత్పరత వంటి గుణాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రకాష్ బాబు, కవిరాజు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సుధాకర్, బాబు, మహేందర్, యాకన్న, సతీష్, సుభాష్ అధ్యాపకేతర బృందం ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# దశ దిన కార్యక్రమానికి హాజరైన సొసైటీ చైర్మన్ మనోజ్ గౌడ్



**పర్వతగిరి అక్టోబర్ 31: (జనం సాక్షి)** పర్వతగిరి మండలం గోపనపెల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సూర అశోక్ మాజీ ఎంపీటీసీ సూర రమేష్ తండ్రి లికి,, శే సూర మల్లయ్య దశ దిన కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి పూల మాలల తో సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించిన సొసైటీ చైర్మన్ యం. మనోజ్ గౌడ్ ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు పంజా మహేష్ గోపగాని రాజు గోపనపెల్లి ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం బాలరాజు దండు అశోక్ తదితరులు పాల్గొన్నారు

# వర్ధన్నపేట ఎమ్మెల్యేను కలిసిన స్వర్ణ పతక విజేత దీప్తి



**పర్వతగిరి: అక్టోబర్ 31: (జనం సాక్షి)** ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన వర్చుస్ వరల్డ్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ లో 400 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెంలో రెండు బంగారు పతకాలు సాధించిన జీవంజి దీప్తి, గురువారం స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారతదేశం తరఫున రెండు స్వర్ణ పతకాలు సాధించడం వర్ధన్నపేట నియోజకవర్గానికి గర్వకారణమని అన్నారు. త్వరలో 500 గజాల స్థలం కూడా ఇప్పిస్తానని, గ్రూప్ 2 ఉద్యోగానికి గతంలో సిఫార్సు చేశామని, త్వరలో నియామక పత్రం సీఎం సమక్షంలో అందజేస్తామని తెలిపారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలి




**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 31(జనం సాక్షి)** :రాష్ట్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని అన్ని జిల్లా కేంద్రాలలో మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా మానుకోట రేవా ఆధ్వర్యంలో నల్ల బట్టని మూతికి కట్టుకొని మౌన దీక్ష చేసి ఇందిరాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి రేవా బాధ్యులు సంకా బద్రినారాయణ, కిషన్ నాయక్, గోవర్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో పెన్షనర్ల బకాయిలు ఇవ్వక ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. గత మార్చి 24 నుండి నేటి వరకు పెన్షనర్లకు రావాల్సిన జి ఎల్ ఐ సి, జిపిఎఫ్, కమిటేషన్, గ్రాటివిటీ, లీవ్ ఎన్కామెంట్ డబ్బులు, ఒక్కొక్క ఉపాధ్యాయునికి 40 లక్షల నుండి 50 లక్షలు వరకు రావలసి ఉన్నది, ఈ ఏం ఐ లు కట్టలేకా అనేక మంది ప్రాణాలు వదిలారు. పదవీ విరమణ తర్వాత ఈ ప్రయోజనాలపై వృద్ధాప్య జీవితం ఆధారపడి ఉంటుందని అన్నారు. ఆర్థిక ప్రయోజనాలు అందకపోవడం వలన అనారోగ్య సమస్యలకు చికిత్స చేయించుకోలేక, పిల్లల పెళ్లిళ్లు, ఇతర ముఖ్యమైన ఇబ్బంది పడుతున్నారన్నారు. గత కొద్దిరోజుల నుండి మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇస్తున్నామనీ, ఆయన గాని ప్రభుత్వంలో కూడా స్పందన రావట్లేదు, వెంటనే ప్రభుత్వం మేము దాచుకున్న డబ్బులు మాకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం, లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని దశలవారీగా దర్నాలు మరియు ఆమరణ దీక్షతో ముందుకెళ్తామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మురళీధర స్వామి, యోగేశ్వరరావు, సుంకరి వెంకటేశ్వర్లు, వీరస్వామి, పద్మావతి, పద్మ, నిరంజనరెడ్డి, అస్తాతార, వెంకన్న, ఇమామ్, దర్గయ్య, విజయ్ కుమార్ మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



**పాలకుర్తి, అక్టోబర్ 31(జనం సాక్షి)** స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పి ంచారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానమంత్రి ఉన్న సమయంలోనే దేశంలోని బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం పని చేశారని అన్నారు. రాజభర్నాల రద్దు లాంటి చట్టాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్కెట్ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, లావుడ్యా భాస్కర్, మాజీ సర్పంచు భూమ రంగయ్య, బొమ్మగాని భాస్కర్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మాజీ సభ్యుడు ఎండి మదార్. బైరు భార్గవ్, బైకాని ఐలేష్. నల్లమాస రమేష్ మహేందర్ రెడ్డి. నారగోని ఎల్లయ్య. తదితరులు ఉన్నారు.

## పదవి విరమణ పొందిన ఏఎస్ఐ సురేందర్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు



**ములుగు బ్యూరో ,అక్టోబర్31 (జనం సాక్షి):** పోలీస్ డిపార్ట్మెంట్లో తమ 36 సం.ల సర్వీస్ పూర్తి చేసుకుని శుక్రవారం రోజున పదవీ విరమణ చేసిన పోలీస్ కంట్రోల్ రూమ్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ సురేందర్ రెడ్డి కి జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో ములుగు జిల్లా ఎస్పీ శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి ఐపీఎస్ గారు మాట్లాడుతూ పోలీస్ కంట్రోల్ రూమ్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ సురేందర్ రెడ్డి పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సేవలందించి సర్వీస్ పూర్తి చేసుకుని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శు భాకాంక్షలు తెలియజేశారు.పోలీస్ విభాగంలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని,పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని అన్నారు.విధి నిర్వహణలో పగలనక, రాత్రనక,పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు.పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్,ఆర్ఐ స్వామి, పదవి విరమణ పొందిన సురేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు,తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధి వర్ధంతి వేడుకలు

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 31(జనంసాక్షి):** భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు రామకృష్ణాపూర్ పార్టీ కార్యాలయంలో నాయకులు శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఇందిరా గాంధీకి చెందుతుందని, అలాగే జమీందారు వ్యవస్థను రద్దు చేసిన మహనీయురాలు ఇందిరా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, వోడ్నాల శ్రీనివాస్, నీలం శ్రీనివాస్, రాజం, ప్రేమ్ సాగర్, వేణు, చంద్రయ్య, సురేష్, మల్లేష్, రాజేశ్వరి, పద్మ, పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే డా మురళీ నాయక్

**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 31(జనం సాక్షి):** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బెతోల్ గ్రామం నందు పత్తి కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ మరియు స్థానిక నాయకులు,వ్యవసాయ అధికారులు,రైతు సంఘ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి పంటలను తప్పనిసరిగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, ఎవరూ ప్రైవేట్ దళారుల వలలో పడకూడదని సూచించారు. రైతుల సమస్యలను అర్థం చేసుకుని, సరైన మద్దతు ధర కల్పిస్తూ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అహర్నిశలు కృషి చేస్తున్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రైతులకు ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్ర మంలో మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, వైస్ చైర్మన్ మదన్ మోహన్ లోయ, శ్రీనివాస్ కాటన్ దాతల్లాడ సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిఎం కార్యాలయంలో జాతీయ ఐక్యతా దినోత్సవ కార్యక్రమం



శ్రీరాంపూర్ (జనంసాక్షి): ఏరియా సింగరేణి జిఎం కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ ఐక్యతా దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇన్చార్జి జిఎం కె రాజేందర్ పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఉద్యోగులతో కలిసి రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఇన్చార్జి జిఎం మాట్లాడుతూ ఐదు వందల సంస్థానాలను భారతదేశంలో విలీనం చెయ్యటంలో వల్లభాయి పటేల్ ప్రధాన పాత్ర పోషించినరని,సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి వల్లే భిన్నత్వంలో ఏకత్వం నినాదంతో ప్రపంచంలోనే భారతదేశనికి గొప్ప పేరు వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీఎంసత్యనారాయణ, ఏఐటియుసి నాయకులు కొమురయ్య,ముస్కె సమ్మయ్య, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు కే వెంకటేశ్వర్ రెడ్డి,ఏజీఎం ఫైనాన్స్ బిభత్స,డీజీఎం లు రాజన్న,ఆనంద్ కుమార్,హరి నారాయణ,డివై సిఎంఒ డాక్టర్ పి రమేష్ బాబు,ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్,డీవై పీఎం రాజేష్,పిఒ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వాటోలిలో కాలేజ్‌టు విలేజ్




బైంసా, అక్టోబర్ 31:(జనంసాక్షి) బైంసా లోని గోపాల్ రావ్ పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వాటోలి గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం శుక్రవారం ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య తెలిపారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అవినాష్ కుమార్ మాట్లాడుతూ, "ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు గ్రామాల్లోకి వెళ్లి స్వచ్ఛ భారత్, మొక్కల నాటడం, ప్లాస్టిక్ నివారణ, సామాజిక సర్వే వంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయం" అన్నారు.బైంసా సిఐ ఎన్. గోపీనాథ్ విద్యార్థులకు మార్గదర్శక సూచనలు ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ, విద్యార్థులు ఏడు రోజుల క్యాంపులో సేవా దృక్పథంతో గ్రామస్తుల సమస్యలను అర్థం చేసుకున్నారని తెలిపారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఆర్. రాజు, డా. ఓం ప్రకాష్ మాట్లాడుతూ గ్రామస్తుల సహకారం, విద్యార్థుల సేవాభావం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిడీసి ప్రెసిడెంట్ డా. నాగేష్, కార్యదర్శి మనోజ్, అధ్యాపకులు మరియు సిబ్బందిపాల్గొన్నారు.ఉత్తమంగాసేవలు అందించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## గొర్లు చనిపోయిన కుటుంబాలను పరామర్శించిన

### కుర్మ సంఘం నాయకులు

గూడూరు,అక్టోబర్31(జనంసాక్షి):మొంథా తుఫాన్ ప్రభావంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలకు గూడూరు మండలంలోని పొనుగోడు గ్రామంలో గొల్ల కుర్మలకు సంబంధించిన సుమారుగా 56 గొర్లు తుఫాన్ ప్రభావంతో చనిపోగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గూడూరు మండల అధ్యక్షులు చిట్టె వెంకన్న,కుర్మ సంఘం మానుకోట జిల్లా అధ్యక్షులు చీర అశోక్ పొనుగోడు గ్రామాన్ని సందర్శించి గొర్లు చనిపోయిన బీద కుటుంబాలకు చెందిన పోతారాజు యాకయ్య,పోతారాజు కట్టయ్య,పోతారాజు వీరయ్య,ముదురు చెన్నయ్య, కుండె కొమురయ్య,కర్రె సాయిలు,కోరే వీరయ్య,బాల్గు కొమురయ్య,వీరి కుటుంబాలను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు.అనంతరం భూపతిపేట పశు వైద్యాధికారి డాక్టర్ రాము తో మాట్లాడిన వెంటనే రాము పొనుగోడు గ్రామానికి చేరుకొని,బాధితులు తమ కోల్పోయిన నష్టాన్ని వారికి వివరించారు. అనంతరం కుర్మ సంఘం నాయకులు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం వచ్చే విధంగా చూడాలని వారిని కోరారు.స్పందించిన డాక్టర్ రాము ఈనివేదికను పై అధికారులకు పంపించి, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల ఉపేందర్,ముదుగిరి సాంబయ్య,కుండే కిషన్,కర్రే వీరయ్య,కాలే కుమారస్వామి,కోర ఐలయ్య, కోరే పోషలు,కోరే దేవేందర్, కుండే బీరయ్య,పోతారాజు రవి,తదితరులు పాల్గొన్నారు.



## దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలిని విజయవంతం చేయాలి




నస్పూర్(జనంసాక్షి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ నేడు హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలిలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవతం చేయాలని ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిల్ల మల్లేష్ మాదిగ,జిల్లా ఇన్చార్జి లింగంపల్లి శ్రీనివాస్ శుక్రవారం శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమేవేశంలో కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని,దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని,సంఘటన జరిగిన అప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం,అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు.ఎన్నోసంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటున్నటువంటి పోలీసు వ్యవస్థ,న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడికి నిరసనగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నేడు హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ భారీ ప్రదర్శన ర్యాలీలో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజలు,ప్రజాస్వామిక వాదులు వివిధ పార్టీల నాయకులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్, ఉపాధ్యక్షులు జలంపల్లి శ్రీనివాస్,మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు చిప్పకుర్తి మల్లేష్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గద్దల బానయ్య, మంతెన మల్లేష్,ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ చిప్పకుర్తి సతీష్ ,వీహెచ్ పిఎస్ నాయకులు రాచర్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మెంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందించాలి



గూడూరు,అక్టోబర్31(జనంసాక్షి):మెంథా తుఫాన్ వల్ల భారీ వర్షాలతో దెబ్బతిన్న రైతుల పంటలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ఎంసిపిఐ(యు)జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను అయన సందర్శించినారు. ఈసందర్భంగా నూకల ఉపేందర్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురిసిన మెంథా తుఫాను భారీ వర్షాలు వరదల వలన నష్టపోయిన పంటలకు వరికి ఎకరాకు 30000,పత్తికి 50,000,విర్చికి 60000,వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మండల కేంద్రంలో పాకాల వాగు వెంబడి నష్టపోయిన వారి పొలాలను సందర్శించి రైతులను ఓదార్చారు.మొన్నటి వరకు యూరియా కోసం తిప్పలు పడ్డ రైతులు,నేడు మెంథా తుఫాన్ వల్ల నోటి కాడికి కోతకు వచ్చే సమయంలో,భారీ వర్షాల వలన మండలంలోని రైతులు వేసిన వరి,పత్తి, మొక్కజొన్న,మిర్చి,తదితర పంటలు పాడైపోయినాయని,రైతులు ఆరుగాలం కష్టపడి ఎకరాకు 30 నుండి 50 వేల వరకు పెట్టుబడి పెట్టి ఆర్థికంగా నష్టపోయారని అయన ఆవేదన వ్యక్తం చేశారు.ఒకపక్క ప్రభుత్వ విధానాలు ప్రైవేటు వ్యాపారులు నకిలీ విత్తనాల సరఫరా వలన నష్టపోయి అప్పుల పాలవుతున్న రైతాంగం,మరొక ప్రక్క ప్రకృతి వైపరీత్యాల వలన రైతులకు కోలుకోలేని దెబ్బ తగులుతుందని,ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పంటలను సందర్శించి,జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం ఇప్పించి రైతులను ఆదుకోవాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు పాయిరాల కృష్ణ,తోటకూరి శ్రీశైలం,తోటకూరి అశోక్,తదితర రైతులు పాల్గొన్నారు

## రన్‌ఫర్ యూనిటీలో పాల్గొన్న బీజేపీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ రూరల్,, అక్టోబర్ 31:(జనంసాక్షి)మాజీ ఉప ప్రధాని ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని బషీర్ బాగ్ నుండి పబ్లిక్ గార్డెన్ ఎక్స్ రోడ్ వరకు నిర్వహించిన ఏక్తా ర్యాలీలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్ తదితర రాష్ట్ర నాయకులతో కలిసి బీజేపీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, సర్దార్ పటేల్ దేశ ఐక్యతకు కట్టుబడి చేసిన సేవలు అపారమని, ఆయన ఆలోచనలతో యువత స్ఫూర్తి పొందాలని అన్నారు. అనంతరం పటేల్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మీరు ఇష్టపడితే నేను దీనిని పత్రికా ఫార్మాట్‌లో (వార్తా శీర్షిక ం ఉపశీర్షిక ం హైలైట్ లైన్) సిద్ధం చేసి ఇమేజ్ లేదా %ూణుఖీ% రూపంలో కూడా రూపొందించగలను. చేయాలా?



## సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన ఝాన్సి రెడ్డి



పాలకుర్తి, అక్టోబర్ 31(జనంసాక్షి) మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు భరోసా కల్పించేందుకు. ఏరియల్ సర్వేలో భాగంగా. వరంగల్హనుమకొండ జిల్లాల పర్యటనకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి శుక్రవారం విచ్చేశారు. ఈ సందర్భంగా హన్మకొండలోని హార్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డిని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి. శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. కొండా సురేఖ. ఎంపీ కడియం కావ్య. ఎమ్మెల్యేలు ఉన్నారు.

# కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ విశేష కృషి

## ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ఓమా బిక్షపతి ఏఐటియుసి జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు




**తొర్రూరు, అక్టోబర్ 31 ( జనం సాక్షి) :** కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ విశేష కృషి చేసిందని అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటీయూసీ) లిజిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు ఓమా బిక్షపతిలి అన్నారు.ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్స వం ను పురస్కరించుకుని ఏఐటీయూసీ తొర్రూర్ మండల సమితి ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద ఉన్న కార్మిక జెండాను ఏఐటీయూసీ సీనియర్ నేత ఓమా బిక్షపతి ఎగురవేశారు.ఈ సందర్భంగా లిసిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావులి. మాట్లాడుతూ బొంబాయి నగరంలో 1920 అక్టోబర్ 31 వ తేదీన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందని, నాటి నుంచి కార్మికవర్గ హక్కుల కోసమేగాక దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషి చేసి, అసాధారణ త్యాగాలు, బలిదానాలు, పోలీసు దాష్టీకాలు,పెట్టుబడుదార్ల గూండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండనలతో ఏఐటీయూసీ చరిత్ర యావత్తు ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని, ఏఐటీయూసీ ఒకానొక చారిత్రక నేపథ్యంలో ఏర్పడిందని వారు కొనియాడారు. భారత ప్రభుత్వం 1935 చట్టానికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ 1937 ఏప్రిల్ 1 వ నిర్వహించిందని. సామ్రాజ్యవాదులు విధించిన నూతన రాజ్యాంగ చట్టానికి బదులుగా "వయోజన ఓటింగ్" హక్కుతో ఒక "రాజ్యాంగ సభ"ను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసిందన్నారు. ఈ డిమాండ్ను మొదటి సారిగా లేవనెత్తిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుం దన్నారు.ఏఐటీయూసీ స్వాతంత్ర్య పోరాటంలో కీలక భాగంగా వ్యవహరించింది. న్యాయస్థానాలలోనూ కార్మికులకు సరైన న్యాయం దొరకటం లేదు. కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 'కార్మిక కోడ్స్'ను అమల్లోకి తీసుకు వస్తున్నారు. కార్మిక వర్గాన్ని బ్రిటీష్ కాలం నాటి దుర్భర పరిస్థితికి నెట్టేస్తున్నారు. ఇప్పుడేమో నాలుగు కార్మిక కోడ్ల కొనసాగింపుగా "శ్రమ్ శక్తి ఎన్ఐటీఐ 2026" పేరుతో నూతన జాతీయ కార్మిక విధానాన్ని ముందుకు తీసుకొస్తున్నారని, దీనిని ఖచ్చితంగా కార్మిక లోకం వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల ప్రభాకర్,సహాయ కార్యదర్శి ఘనపురం లక్ష్మణ్,పేరబోయిన కిరణ్ కుమార్, ముద్రబోయిన వెంకన్న, సూరబోయిన వీరన్న, బొల్లు వెంకన్న, మంగళపల్లి చంద్రయ్య, అనిల్, కత్తుల కుమార్, బొల్లు శీను, యాకయ్య, కుమారస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# వంట కార్మికులకు 10 వేల గౌరవ వేతనం ఇవ్వాలి



**భూపాలపల్లి, అక్టోబర్ 31 (జనం సాక్షి):**మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ పండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డీఈవో రాజేందర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొరిమి సుగుణ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, కార్మికుల అప్పులు తెచ్చి వంటలు వండి పిల్లలకు భోజనాలు పెడుతున్నామని, వాటి వల్ల అప్పుల పాలై దుర్భర జీవితాలు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అట్లాగే వంట కార్మికుల బిల్లులను ప్రతినెల 5వ తేదీ లోపు చెల్లించాలని కేరళ ప్రభుత్వం రోజుకు 600 చెల్లిస్తున్నట్లుగా తెలంగాణ ప్రభుత్వం చెల్లించి ఆదుకోవాలని అన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల వేతనం ఇస్తానని చెప్పడం జరిగిందని వెంటనే హామీని నిలబెట్టుకోవాలని కోరారు. నిత్యవసర వస్తువులు ఆహార ప్రైవేటు ఏజెన్సులకు ఇవ్వరాదని 9, 10 తరగతి విద్యార్థులు మెస్ బిల్లులను చెల్లించాలని పెరుగుతున్న వస్తువుల ధరలకు అనుగుణంగా కోడిగుడ్లు, గ్యాస్ ఇతర వస్తువుల ధరలను మెనూ చార్జీలను పెంచాలని కోరారు. ప్రభుత్వ వంట సామాగ్రి నిత్యవసర వస్తువులు సరఫరా చేసి హామీ ఇచ్చి నేటికీ పంపిణీ చేయనందు వంటలు చేయలేకపోతున్నామని తెలిపారు. కార్మికులకు ఈ ఎస్ ఐ, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ కిష్ట స్వామి, వంట కార్మికులు పద్మ,రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల నివాళులు



**ఆత్మకూరు, అక్టోబర్ 31(జనం సాక్షి):** భారత తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా ప్రసిద్ధి చెందిన ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి ,మహిళా శక్తి ఆత్మనిర్భర భారత్ ఆలోచనలకు మార్గదర్శకు రాలని ఆమె త్యాగస్ఫూర్తి నేటికి అందరికీ ప్రేరణ ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బయ్య కుమారస్వామి, మండల వర్కింగ్ అధ్యక్షుడు పరికీరాల వాసు, బరుపట్ల కిరీటి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి, మాజీ ప్యాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, గ్రామ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, మండల కార్యదర్శులు మంతుర్తి రవి, వడ్డేపల్లి ప్రసాద్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఎర్ర శివారెడ్డి, ఓబీసీ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, సీనియర్ నాయకులు ఉప్పల సుదర్శన్, సంగే మహేందర్, జన్ను సాంబయ్య, మనగాని తిరుపతి, కోలరంపాల్, గంగినేని సతీష్, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

## డిఎంహెచ్వో మధుసూదన్ రావు



**చిట్యాల, అక్టోబర్ 31( జనం సాక్షి):** సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ రావు, ఇంచార్జ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సందీప్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అసం వ్యాధులపై సిబ్బందికి శిక్షణ ఇచ్చి పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై గ్రామాల్లో తిరిగి సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారణ మౌనిక, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

## దళారుల పత్తిని కొనుగోలు కేంద్రాలలోనికి అనుమతించకూడదు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 31, (జనంసాక్షి)**జిల్లాలో నవంబర్ మొద టి వారం నుండి పత్తి కొనుగోలు చేపట్ట నున్న నేపథ్యంలో పత్తి కొనుగోలు ప్రక్రియ పారద ర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచి ర్యాల జిల్లాలోని తాండూర్ మండలంలోని మహేశ్వరి కాటన్స్, శ్రీరామా జిన్నింగ్- ప్రెస్సింగ్ యూనిట్ లను మండల తహసిల్దార్ జ్యోత్స్న తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోనికి అనుమతించకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో కపాస్ కిసాన్ పై అవగాహనా



**బెల్లంపల్లి, అక్టోబర్ 31, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం ఏఈఓ రాంచందర్ రైతులకు కపాస్ కిసాన్ ఆప్ పై రైతులకు అవగాహనా కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కిసాన్ కపాస్ అప్ గూగుల్ ప్లే స్టోర్లో ఉందని అన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా తమ యొక్క మొబైల్ లో గూగుల్ ప్లే స్టోర్ నుంచి కపాస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఫోన్ నెంబర్ ఎంట్రీ చేసి వచ్చిన ఓటీపీ తో లాగిన్ అవ్వడం వల్ల రిజిస్టర్డ్ ఫార్మర్ డీటెయిల్స్, స్లాట్ బుకింగ్ కనిపిస్తుందన్నారు. స్లాట్ బుకింగ్ అనే రెండవ ఆప్షన్ ను క్లిక్ చేసి రైతు స్లాట్ బుక్ చేసుకోవచ్చని వివరించారు. ఈ స్లాట్ బుకింగ్ లో మార్కెట్ పేరు, మిల్లు పేరు, స్లాట్ బుకింగ్ తేదీ, సమయం రైతు ఎన్ని క్వి%శీ%టాల పత్తి తీసుకోని వెళ్తాడో అన్నీ క్వింటాళ్ళు నమోదు చేసి స్లాట్ బుకింగ్ కన్ఫర్మ్ (ఒకే) చెయ్యాలన్నారు. అప్పుడు స్లాట్ బుక్ అయ్యినట్టు మెసేజ్ వస్తుందన్నారు. ఒకవేళ స్లాట్ బుకింగ్ తేదీ నాడు వెళ్లకపోతే 24 గంటల ముందు స్లాట్ క్యాన్సల్(రద్దు) చేసుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 31(జనంసాక్షి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామకృష్ణాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని పట్టణ ఎస్సై రాజశేఖర్ శుక్రవారం నిర్వహించారు. స్థానిక ఠాగూర్ స్టేడియం నుండి రామాలయం అమరవీరుల స్థూపం వరకు కాగడాలన్నీ వెలిగించి పరుగు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్, మున్సిపల్ కమిషన్ రాజు మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన ఆశయ సాధనాలను కొనసాగరించడానికి రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. స్వతంత్ర భారత దేశంలో దాదాపు ఐదు వందల సంస్థానాలు స్వతంత్రంగా ఉన్న సమయంలో దేశంలో ఒకే సమానత ఉండాలని ఇతర సంస్థానాలను దేశంలో భాగస్వామ్యం చేసిన గనుడు సర్దార్ అని గుర్తు చేస్తూ దేశ సమానతను చాటిన యువకులకు, రాజకీయ ప్రముఖులకు, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు, క్రీడాకారులు, మేధావులు పాల్గొన్నారు.

# గ్రామ యువజన కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

## మండల యువజన అధ్యక్షులు జాటోత్ వంశీరాజ్



**మహా ముత్తారం అక్టోబర్ 31(జనం సాక్షి)** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు %టూజజ% ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు గారి ఆదేశాల మేరకు, యువజన కాంగ్రెస్, మండల అధ్యక్షుడు జాటోత్, వంశి రాజ్ ఆధ్వర్యంలో, మహా ముత్తారం మండలం, వజినే పల్లి, గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ కమిటీని ఎన్నిక చేశారు. వజినే పల్లి గ్రామ అధ్యక్షునిగా భసిక రాజేష్, ఉపాధ్యక్షులు గడ్డ%శీ% రజితాద్రి,ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రావణ్,కార్యదర్శిగా అనపర్తి సతీష్,కోశాధికారి తోటపల్లి సంపత్,అధికార ప్రతినిధి గడ్డం రవితేజ,ప్రచార కమిటీ కన్వీనర్ గడ్డం వంశీ లను ఎన్నిక చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల యువజన అధ్యక్షులు జాటోత్ వంశిరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం రూపకల్పన ఇచ్చిన విధి విధానాల పట్ల నడుచుకోవాలని తెలిపారు. మీ గ్రామ అభివృద్ధి కోసం ఈ కమిటీ రెండు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పరచుకొని పలు సమస్యల పట్ల చర్చించుకోవాలని తెలిపారు. గ్రామ యువజన అందరిని సమన్వయం చేసుకుంటూ పెద్దల సలహాల సూచన పట్ల నడుచుకోవాలని తెలిపారు. మండల స్థాయి జిల్లా స్థాయి సమావేశాలకు హాజరై అవగాహన పొందాలని తెలిపారు. కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ భర్త గోక సదానందం,స్థంభం పల్లి మాజీ సర్పంచ్ జాడి రాజయ్య, కార్యదర్శి మేకల మల్లయ్య, మాజీ వార్డు మెంబర్లు గడ్డం కేదారి, జక్కుల లక్ష్మి, నాయకులు, గోక శ్రీనివాస్,బొచ్చు రాజు, పర్ష వేని చిన్నమల్లేష్, పర్షవేణి రమేష్, గోక నగేష్, కావట్టి మల్లయ్య, జంగిడి మల్లయ్య, మొగిలి రాజబాబు, దుర్గం అంకయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు మాడెం ప్రసాద్, మారుపాక రాజేంద్రప్రసాద్, వావిళ్ళ రవి, గోకరత్నాకర్, మాచర్ల ప్రశాంత్ బొచ్చు పవన్,పర్శవేణి, రఘుపతి, చంద్రగిరి సంజీవ్, కూకట్ల రఘుపతి, కావటి దేవరాజ్,తోటపల్లి రజనీకాంత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటియుసి 106 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నెక్కొండ, అక్టోబర్ 31 (జనం సాక్షి),**నెక్కొండ మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్లో ఏఐటియుసి 106 వ, ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని ఏఐటియుసి జెండాను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, జండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 భారతదేశంలో ఆవిర్భవించిన ఏఐటీయూసీ నాటినుండి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం వారి సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించి అనేక హక్కులను సాధించిందని ఆయన అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నాలుగు కోట్ల విధానాన్ని రద్దు చేసే వరకు కార్మికులు పోరాడాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కందిక తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**కాసిపేట అక్టోబర్ 31 ( జనం సాక్షి )**ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి సప్దర్ అలీ లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత, ఇంటర్మీడియట్ అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యా బోధన అందిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల – కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల లను సందర్శించి ల్యాబ్, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి అధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా సదుపాయాలు కల్పించి విద్యా బోధన చేయాలని తెలిపారు. మండలంలోని రేగుల గూడ, మల్కపెల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించి వంటశాలలు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి విద్యా బోధన అందించాలని, పాఠశాలలలో అవసరమైన మూత్రశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు

# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**భూపాలపల్లి, అక్టోబర్ 31 (జనం సాక్షి)** :భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ కార్యాలయంలో భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సంధర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింధి . ఈ కార్యక్రమం సంధర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి సర్దా ర్ వల్లభభాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి, పూలతో నివాళులు అర్పించారు. జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ .భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి, హెూం మినిస్టర్ 'ఉక్కు మనిషి ' సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సంధర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం మనమందరం గౌరవంగా జరుపుకుంటున్నాం అన్నారు . దేశ సమైక్యతకు, జాతీయ ఏకతకు పటేల్ సేవలు అమూల్యం అన్నారు . ఆయన చూపిన మార్గంలో నడుస్తూ మనం సమాజం దేశం అభివృద్ధికి పాటు పడాలన్నారు . మన కార్యాలయంలోనూ ఐక్యత, పరస్పర గౌరవం, సహకారం అత్యంత అవసరంఅన్నారు . వివిధ ఆలోచనలు, భిన్న సంస్కృతులు ఉన్న మనమందరం ఒకే లక్ష్యం కోసం కలిసి పనిచేయడం మన బలం. ఉద్యోగులు తన బాధ్యతలను నిజాయితీగా నెరవేర్చాలన్నారు . ఐక్యత భావనతో, సమైక్యతతో ముందుకు సాగితే సింగరేణి సంస్థ ఇంకా ఎన్నో విజయ శిఖరాలను అధిరోహిస్తుందన్నారు . సమైక్యత ఒక్క రోజు కార్యక్రమం కాకుండా అది మన రోజువారీ ఆచరణ. మనం కలిసికట్టుగా పనిచేయాలన్నారు , పరస్పరం ప్రోత్సహించుకొని , సామూహిక అభివృద్ధికి కట్టుబడి ఉండాలన్నారు . ప్రతి ఉద్యోగి సంస్థ పురోగతిలో ముఖ్య భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఏరియా అధికారులు కవీంద్ర, , ఎస్ జోతి, పి.రాజేశ్వర్ , కృష్ణప్రసాద్, కావూరి మారుతి, పోషమల్లు యూనియన్ నాయకులు మోటపలుకుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు .

# వరద బాధిత కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలంటూ డిమాండ్



**భీమదేవరపల్లి:అక్టోబర్31(జనం సాక్షి)**భారీ వర్షాల వల్ల ప్రాణాలు కోల్పోయిన వరద బాధిత కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఒక్కో కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాశ్ డిమాండ్ చేశారు.

ఈ నెల 29వ తేదీన బుధవారం సాయంత్రం మొంథా తుఫాన్ ప్రభావంతో హుస్నాబాద్ పరిసర ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. ఈ క్రమంలో భీమదేవరపల్లి మండలం ఇసంపెల్లి గ్రామానికి చెందిన దంపతులు ప్రణయ్, కల్పన బైక్‌పై ప్రయాణిస్తున్నప్పుడు మోత్కులపల్లి వాగులో కొట్టుకు పోయి మృతిచెందారు.అదే విధంగా మల్లంపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి రామకృష్ణ అనే యువకుడు కూడా వరద ముంపులో ప్రాణాలు కోల్పోయాడు.ముగ్గురూ దళిత కుటుంబాలకు చెందినవారే కావడంతో ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసిందని చెప్యాల ప్రకాశ్ తెలిపారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇరువురి కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఒక్కో కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఇక భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా వాగుల వద్ద హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించాలని, సంబంధిత అధికారులను సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెలమకంటి దయాకర్, రాష్ట్ర కార్యదర్శి కందే ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ ఇన్‌చార్జ్ మాట్ల వెంకటస్వామి, వేముల జగదీశ్, ఎనగందుల లక్ష్మీనారాయణ, రేణుకుంట్ల బిక్షపతి, అంబాల చక్రపాణి, టేకుల కుమార్,పూల స్వామి,రాజశేఖర్, నగేష్,సుధాకర్, సంపత్,పౌలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 31 (జనం సాక్షి):** సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి లకు రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్వాగతం పలికారు. ఏరియల్ సర్వే అనంతరం వరంగల్ కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు తదితరులు ఘన స్వాగతం పలికారు. ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకున్న ముఖ్యమంత్రి మంత్రులకు స్వాగతం పలికిన వారిలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్



పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. హెలికాప్టర్ ద్వారా వరంగల్, హన్మకొండ జిల్లాల్లోని పలు ప్రాంతాలను ఏరియల్ సర్వే చేశారు. ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి ప్రత్యేక వాహనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంపీ ఎమ్మెల్యేలు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు.

**సీఎం రేవంత్ రెడ్డి కి కు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్..**

హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 31 (జనం సాక్షి) : హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు అదేవిధంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం వరంగల్ హనుమకొండ అధికారులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించారు.



## క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తి నష్టాన్ని అంచనా వేయండి

పశు సంపద నష్టపోయిన చోట వారికి పరిహారం అందించాలి అన్నారుఇసుక మేటలు పేరుకున్న రైతులను ఆదుకునేందుకు అంచనాలు వేయాలని సీఎం అన్నారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం అధికారులను కోరారుఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని,మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి అన్నారు. స్మార్ట్ సిటీలో చేయాల్సిన పనులపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలని సీఎం చెప్పారుఎక్కడా పనులు ఆపే ప్రసక్తి ఉండొద్దన్నారుక్షేత్రస్థాయిలో ఒక కో-ఆర్డినేషన్ కమిటీ వేసుకుని పనిచేయాలని సూచించారు. వాతావరణ మార్పులతో క్లౌడ్ బరస్ట్ అనేది నిత్యకృత్యమైంది అన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సీఎం చెప్పారు. అధికారులు నిర్లక్ష్యం వదలండి క్షేత్రస్థాయికి వెళ్లండి అన్నారు. కలెక్టర్లు ఫీల్డ్ విజిట్స్ చేయాల్సిందే అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్సీలు బసవరాజ్ సారయ్య బండ ప్రకాష్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, రామచంద్రనాయక్, ఎంపీ బలరాం నాయక్. వివిధ విభాగాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందజేయాలి

**మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్**

**చిట్యాల, అక్టోబర్ 31 (జనంసాక్షి) :** మొంథా తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని అందుకు తండా, చైన్ పాక, వెంచరామి గ్రామ శివారులో వర్షం కారణంగా నేలమట్టమైన పంట పొలాలను బిఆర్ఎస్ బృందంతో కలిసి పరిశీలించారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి అందే సమయంలో వరి పంటలు నేల పాలయ్యాయని తెలిపారు. సర్వే చేయించి ఎకరానికి రూ 50వేల నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్రావు, ఏరుకొండ రాజేందర్, దామెర రాజు, రజిని, పల్లె శశిధర్ రెడ్డి, దాసరి తిరుపతి ,భూక్య రాజు, మోహన్, పుల్లల సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా కొనుగోళ్ళు చేపట్టాలి

**బోథ్, అక్టోబర్ 31(జనంసాక్షి) :** మండలంలోని అకాల వర్షాల వల్ల పత్తి పంట పూర్తిగా తడిసిపోయి తేమ అధికంగా ఉండటంతో పత్తి పంటను పూర్తిగా ఆంక్షలు లేకుండా ప్రభుత్వం కొనుగోళ్ళు చేయాలని బోథ్ మండల రైతులు అన్నారు..శుక్రవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్తి పంట పై 20 శాతం తేమ ఉన్న సీసీఐ మద్దతు ధరకే కొనుగోళ్ళు చేపట్టాలని కోరారు.

# పేదల అభ్యున్నతికి కృషి చేసిన ఇందిరమ్మ

- ఘనంగా ఇందిరమ్మ వర్ధంతి, వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట, అక్టోబర్ 31( జనం సాక్షి) :** భారతదేశ తొలి మహిళ ప్రధానిగా అనేక సంస్కరణలను అమలు చేసి పేదల అభ్యున్నతికి కృషి చేసిన ధీర వనిత ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం దివంగత ప్రధాని,ఉక్కు మహిళ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆమెకు చిత్రపటానికి మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. గరిబీ హటావో నినాదంతో పేదలకు కనీస అవసరాలైన కూడు,గూడు,గుడ్డ కల్పించి, రాజ భరణాలు రద్దు చేసి బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కిందన్నారు. ఉక్కుమనిషి గా, భారత తొలి ఉప ప్రధాని,దేశ తొలి హోంమంత్రిగా, విశేష సేవలు అందించారు. ధృఢమైన సంకల్పం, అచంచల నాయకత్వం ఆయన సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ నాయకులు బుజ్జన్న, చిందం రవి , రఫీ, వరదరాజు, కటయ్య, రాజేందర్, సదయ్య, బాసని రవి, మార్కండేయ, చిరంజీవి, రంగు బాబు పాల్గొన్నారు.

# పౌరసరఫరాల సంస్థ చైర్మన్ గా ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు



**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 31 (జనంసాక్షి):** మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర రావుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినట్లు శుక్రవారంనాడు ప్రభుత్వ కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీని ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో బలోపేతం చేయడం కోసం అహర్నిశలు కృషి చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి పదవి కోసం ప్రయత్నాలు కొనసాగించినప్పటికీ రాజకీయ సమీకరణల నేపథ్యంలో మంత్రి పదవి రాలేదు. .మొదటినుండి పార్టీ బలోపేతం కోసం కృషి చేసి అసంతృప్తి నేతలను బుజ్జగించే క్రమంలోనే మంచిర్యాల ఎమ్మెల్యేకు సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినట్లు సమాచారం .కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని పది సంవత్సరాలలో సైతం పార్టీని వీడకుండా కార్యకర్తలను కాపాడుకుంటూ పార్టీ బలోపేతం కోసం పార్టీ ఇచ్చిన ఏ కార్యక్రమాన్నైనా దిగ్విజయం చేయడంలో కీలక పాత్ర పోషించిన ప్రేమ సాగర్ రావు సేవలను గుర్తించి ఆయనకు చైర్మన్ గా పదవి బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం.

## ఘనంగా ఏక్తా దివస్



**బెల్లంపల్లి, అక్టోబర్ 31, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఏక్తా దివస్ వేడుకలను బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ సమైక్యతను చాటిచెప్పే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. రన్ ఫర్ యూనిటీ ద్వారా అన్ని రంగాల ప్రజలు, అన్ని సామాజిక వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండేందుకు దోహదం చేస్తాయని వివరించారు. 2కే రన్ లో పాల్గొన్న ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## సరోజిని సెంటర్ ఫర్ కౌన్సిలింగ్ ప్రారంభించిన కేయూ రిజిస్ట్రార్ రామచంద్రం



**వరంగల్ ఈస్ట్,అక్టోబర్ 31 (జనం సాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని శివ హాస్పిటల్ సమీపంలో శుక్రవారం కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ రాధా లోకేష్ ఏర్పాటుచేసిన సరోజినీ సెంటర్ ఫర్ కౌన్సిలింగ్ సెంటర్ ను కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వి రామచంద్రన్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కౌన్సిలింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మనిషి ఒత్తిడికి గురి కాకుండా సరైన విధంగా కౌన్సిలింగ్ ఇవ్వడం వల్ల ఎంతో ప్రశాంతత కలుగుతుందని అన్నారు. మానసికంగా ఆరోగ్యంగా ఉండగలుగుతారని తెలిపారు.క్షణికావేశంలో ఎవరైనా ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా ఇలాంటి కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా తగిన విధంగా కౌన్సిలింగ్ తీసుకుంటే ఏ సమస్యలు ఉండవని కేయూ రిజిస్ట్రార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రాధా లోకేష్ ను అభినందించారు.. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వైద్యులు కే ఎస్ ఎస్ వరలక్ష్మి శివకుమార్ బచ్చు రాధాకృష్ణ, వేణుమాధవ్,నరేంద్రరావు తో పాటు బుజేంద్రరెడ్డి, రామ్ చందర్, సుమన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## 'ఐక్యత కోసం పరుగు" జెండా ఊపి ప్రారంభించిన ఎస్సై 2 హేమలత



**చిట్యాల, అక్టోబర్ 31( జనం సాక్షి):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా మండలంలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో "ఐక్యత కోసం పరుగు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల ఎస్ఐ 2 హేమలత, ఈశ్వరయ్య జెండా ఊపి ప్రారంభించారు. నేటి యువత విద్యార్థులు భారత గౌరవం, సమగ్రత భవిష్యత్తును ఉన్నతంగా తీర్చి దిద్దు కోవడంతోపాటు సమాజం పట్ల బాధ్యత, సామాజిక స్పృహ పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



● మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్

కేసముద్రం, అక్టోబర్ 31(జనం సాక్షి): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ నందు సి సి ఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ ప్రారంభించారు. అనంతరం పేదరిక నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన భారతదేశ మహానాయిక శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ పత్తి రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సి సి ఐ ఆధ్వర్యం లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. రైతులకు కనీస మద్దతు ధర ను కల్పించాలని సి సి ఐ అధికారులను ఎమ్మెల్యే కోరారు. దళారులను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా పత్తి రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. పత్తి రైతులు కనీస మద్దతు ధర కోసం 'కపాస్ కిసాన్ 'మొబైల్ యాప్ ను డౌన్ లోన్ చేసుకోవాలని సి సి ఐ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,ఆర్టీవో నెంబర్ రావుల మురళీ, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తిలో 2 కే రన్..

పాలకుర్తి, అక్టోబర్ 31(జనంసాక్షి) : జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని పోలీసుల ఆధ్వర్యంలో పాలకుర్తి జెడ్పీఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దూలం పవన్ కుమార్ మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయి పటేల్ 150 జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతను దృష్టిలో పెట్టుకొని పోలీస్ స్టేషన్ నుండి రాజీవ్ చౌరస్తా మీదుగా గుడివాడ చౌరస్తా జెడ్పీ ఉన్నత పాఠశాల వరకు 2 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి. మనోహర్, మనోజ్. రవి, రోహిత్, ఉపాధ్యాయులు ఒరుగంటి రమేష్, మామిండ్ల సోమల్లు. విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎకరాకు రూ.50 వేల పంట నష్టపరిహారాన్ని అందించాలి

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి**



నల్లబెల్లి, అక్టోబర్ 31 (జనంసాక్షి): మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున రైతులకు పంట నష్టపరిహారాన్ని అందించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి డిమాండ్ చేశారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ధర్మారావు పల్లె, రంగాపురం, మామిండ్ల వీరయ్య పల్లె, బోల్లోని పల్లి, నాగరాజు పల్లె, రేలకుంట, ముచ్చింపుల తండా గ్రామాలలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను బీఆర్ఎస్ మండల బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, క్లస్టర్ బాధ్యులు గండె శ్రీనివాస్ గుప్తా, మామిండ్ల మోహన్ రెడ్డి, మాజీ సర్పంచులు తోటకూరి లసుమమ్మ, ఊరటి అమరేందర్, పోలుదాసరి రమేష్, గాదె కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ పాలెపు రవీందర్, మండల నాయకులు సారయ్య, రాంబాబు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి వల్లే అఖండ భారతావని

**జిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 31 ( జనం సాక్షి) : భారతదేశ ఉపరాష్ట్రపతి, అప్పటి కేంద్ర హోం శాఖ మంత్రి ఉక్కు సంకల్పం గల దివంగత సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి వల్లే సువిశాలమైన అఖండ భారతదేశం ఏర్పడిందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి ఉత్సవాన్ని పురస్కరించు కొని న్ కొమరం భీం ఆసిఫా బాద్ జిల్లా కేంద్రంలో 2 కే రన్ రన్ నిర్వహించ బడింది. ఈ సందర్భంగా ఎస్పీ జెండా ఊపి రెండు కిలోమీటర్ల పరువు పందాన్ని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎస్పీ కార్యాలయం నుంచి కొమరం భీం చౌరస్తా మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఆర్ ఐ ( అడ్మినిస్ట్రేషన్) పెద్దన్న, ఆర్ఎస్ ఐ లు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**హెడ్ కానిస్టేబుల్ శ్యామ్ లాల్**



మంగపేట అక్టోబర్ 31(జనంసాక్షి) : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యా నిలయంలో విద్యార్థులకు శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఆదేశాల మేరకు ములుగు షీ టీం ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు హెడ్ కానిస్టేబుల్ శ్యామ్ లాల్ తెలిపారు. ప్రస్తుతం చాలా మంది ప్రజలు అవగాహన రహితంగా ఉండడంతో నిత్యం సైబర్ నేరాలబారిన పడి నష్టపోతున్నారు అని ఎవరైతే సైబర్ నేరం జరిగితే వెంటనే వారు 1930 నెంబర్ కు ఫోన్ చేయాలని తద్వారా డబ్బులను తిరిగి పొందవచ్చునని వారు అన్నారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేదని అలాంటి ఫోన్ లకు స్పందించకూడదని తెలిపారు. అలాగే మైనర్లకు పెళ్లిళ్లు చేస్తే వెంటనే డయల్ 100కు కాల్ చేసి తెలపాలని అలాగే మహిళలపై ఇవిటీజింగ్ జరిగితే 181 కాల్ చేసి సమాచారం అందించాలని వారన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పాయం భాగ్యలక్ష్మి, ఏటూరునాగారం షి టీం పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ బాలకృష్ణ, మేరాజ్, స్వాతి పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన కార్మికునికి సన్మానం



కాసిపేట అక్టోబర్ 31 (జనం సాక్షి) : కాసిపేట ఒకటవ గని లో హాలర్ ఆపరేటర్ గా విధులు నిర్వహించిన జాడి శంకర్ ను యాజమాన్యం, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. 23 సంవత్సరాలు కాసిపేట గని లో కోల్ ఫిల్లర్ గా,హాలర్ ఆపరేటర్ గా పని చేశారు. గని పిట్ కమిటీ ఏఐటీయూసీ గుర్తింపు సంఘం క్రియాశీలక సభ్యుని గా పని చేశారు.వారిని మేనేజర్ సతీష్ గారు శాలువా, జ్ఞాపికను అందచేసి సన్మానించారు.అనంతరం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బ్రాంచి సెక్రెటరీ దాగం మల్లేష్, ఐఎన్టియుసి కేంద్ర ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మన్ దాస్,కార్యవర్గ సభ్యులు మేడ సమ్మయ్య,పిట్ సెక్రెటరీ కన్నయ్య, రాజన్న, టిబిజికెఎస్ పిట్ సెక్రెటరీ బైరి శంకర్,ఉద్యోగ సంఘాలు, మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ వైస్ ఎం పి పి పుస్కురి విక్రమ్ రావ్, ఉ త్తూరి సత్తయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాసు దేవ్ సన్మానించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్ రక్షణ అధికారి రవీంద్ర నిఖిల్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, ఇంజనీర్లు రామకృష్ణ,సంక్షేమ అధికారి మీర్జా జిస్ జీషాన్,ఏఐటీయూసీ పిట్,సేఫ్టీ కమిటీ నాయకులు చిప్పరి శ్రీహరి,రవీందర్,లింగన్న,సఫత్ అశోక్, అటికేటి సందీప్,కమలాకర్,అఫ్జలుద్దీన్, రమేష్, భిక్షపతి,పిట్టల శివ, రాజేశం, దినేష్,కారుకురి లక్ష్మన్,అన్ని యూనియన్లు నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి

**ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్**



భూపాలపల్లి అక్టోబర్ 31 (జనం సాక్షి): కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తుందని ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ మోట పలుకుల రమేష్ అన్నారు. స్థానిక జిల్లా కేంద్రంలో ని కొమురయ్య భవన్ లో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ జెండా ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్యత్తులో మోడీ అనుసరిస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఏఐటీయూసీ ఇచ్చే పోరాట పిలుపులో భాగంగా కార్మికులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మోట పలుకుల రమేష్, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, ఏఐటియుసి నాయకులు కమలాకర్ ,శ్రావణ్ ,రాజు ,యాదగిరి రాజయ్య, పీక రవి ,భూమయ్య తోపాటు ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

బోథ్, అక్టోబర్ 31(జనంసాక్షి) : మండల కేంద్రంలోని నాగభూషణం పాఠశాలలో స్వతంత్ర సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటా నికి పూలమాల వేసి విద్యార్థులు ఉపాధ్యాయులు నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ప్రిన్సిపాల్ రచన కిషోర్ దేశ సమీకృత కోసం పాటుపడిన ఉక్కు మనిషి సర్దార్ పటేల్ అని కొనియాడారు.

## దళిత విద్యార్థికి 50 వేల ఆర్థికసాయం



తొర్రూరు, అక్టోబర్ 31 (జనం సాక్షి) : మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన ధర్మారపు యాకయ్య-మహబూబా కుమారుడు ధర్మారపు లోకేష్ నీట్ పరీక్షల్లో ర్యాంకు సాధించి మంచిర్యాల మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. సీటు సాధించిన పేద విద్యార్థికి తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అండగా నిలిచి ఆ విద్యార్థికి ఎంబిబిఎస్ చదువుకు 5 సంవత్సరాల పాటు అయ్యే ఖర్చులను అందజేస్తున్నట్లు తెలిపారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని మొదటి సంవత్సరం చదువు కోసం రూ.50 వేల రూపాయలను విద్యార్థి లోకేష్ ఆయన తండ్రి యాకయ్యకు అందజేశారు.

## తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా కన్వీనర్ గా వెంకగారి భూమయ్య



నిర్మల్ బ్యూరో, అక్టోబర్31 (జనంసాక్షి) : నిర్మల్ జిల్లాకు చెందిన జర్నలిస్ట్ వ్యాసకర్త రచయిత వెంకగారి భూమయ్య ను తెలంగాణ సామాజిక రచయిత ల సంఘం జిల్లా కన్వీనర్గ నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ ప్రేమ్ లాల్ తెలిపారు హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు సతీష్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి మార్గ దర్శకులు రచయిత లు అని ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ల కలయిక అని అన్నారు. సామాజిక అంశాల మీద రచయిత లు రచనలు చేయాలని అన్నారు తనను జిల్లా కన్వీనర్ గా నియా మకం చేసిన సతీష్ రెడ్డి ప్రేమ్ లాల్ కీ కృతజ్ఞతలు తెలిపారు